క్లుప్తంగా

నేడు మహదేవపట్నంలో వై ఏపీ నీడ్స్ జగన్

ఉండి: మండలంలోని మహదేవపట్నం రెండో సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఉదయం 10 గంటలకు సచివాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులంతా హాజరు కావాలని ఆయన కోరారు.

డాగ్ స్క్వాడ్ పనితీరు పరిశీలన


డాగ్ స్క్వాడ్‌కు పరీక్ష చేస్తున్న ఎస్పీ రవిప్రకాష్

భీమవరం: జిల్లాలోని డాగ్ స్క్వాడ్ పనితీరును భీమవరంలో ఎస్పీ యు.రవిప్రకాష్ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌కు సంబంధించి వార్షిక పనితీరు పరీక్షల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎక్స్‌క్లూజివ్ డాగ్స్‌కి ఒబిడిఎస్ టెస్ట్, ఎక్స్ క్లూజివ్ ప్రాంతంలో తనిఖీ ఎలా చేయాలి, అనుమానాస్పద వస్తువులు డ్రగ్స్ వంటివి రూమ్‌లో తనిఖీలు, వెహికల్ సెర్చ్, బస్టాండ్, రైల్వే స్టేషన్ వంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో అనుమానిత బ్యాగుల తనిఖీ, సెంట్ ఐడెంటిఫికేషన్, సెంట్ డిస్క్రిమినేషన్, ట్రాకింగ్ తదితర అంశాల్లో పరీక్షలు నిర్వహించారు. ఏఆర్ డీఎస్పీ ఎంవీవీ సత్యనారాయణ, ఆర్ఐ శ్రీకాంత్, మోసెస్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారం ఆదర్శనీయం

భీమవరం: ప్రజాక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోన్న పోలీసు సిబ్బందికి స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తోన్న సహకారం ఆదర్శనీయమని ఎస్పీ యు.రవిప్రకాష్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన ఎస్ఆర్‌కేఆర్ కళాశాల, వాసవి క్లబ్, చాంబర్ ఆఫ్ కామర్స్, సీఎంఆర్ షోరూం, బంగార్రాజు ఆర్థిక సాయంతో సమకూర్చిన ఏసీ హెల్మెట్స్, రిఫ్లెక్షన్ జాకెట్స్, హెల్మెట్స్, గ్లౌజ్స్, రైన్ కోట్లను పోలీసులకు అందజేశారు. పోలీసుల విధులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఏవీ సుబ్బరాజు, సెబ్ అడిషనల్ ఎస్పీ టి.రవికుమార్, డీఎస్పీ బండారు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అర్హులందరికీ అందాలి

కాళ్ల: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా చివరి లబ్ధిదారుని వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేయాలని కేంద్ర ఉన్నత విద్య డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక్ చతుర్వేది కోరారు. కాళ్ల మండలం జక్కరం గ్రామంలో ప్రియాంక్ చతుర్వేది సోమవారం పర్యటించారు. జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పథకాల అమలపై ఆరా తీశారు. మొబైల్ వ్యాన్ యాత్రలో మహిళలు, విద్యార్థులు భాగస్వామ్యం కీలకమన్నారు. పారిశుద్ధ్య సౌకర్యాలు, ఆర్థిక సేవలు, ఎల్‌పీజీ కనెక్షన్లకు ప్రాధాన్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగు నీరు, నాణ్యమైన విద్య మొదలైనవి అందించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కూచంపూడి పద్మావతి, ఉపసర్పంచ్ లక్ష్మీపతిరాజు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జీవీకే మల్లికార్జునరావు, రెవెన్యూ, గృహ నిర్మాణం, ఎంజీఎన్ఆర్ఈజీస్, సివిల్ సప్లయిస్, వైద్యారోగ్య శాఖ, మత్స్యశాఖ, ఐసీడీస్, వెలుగు, విద్యాశాఖ, వ్యవసాయశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'బాధితులకు అండగా ఉంటాం'


బాధితులకు పట్టాలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: మండలంలోని పెదకాపురం గ్రామంలో ఆక్రమణ తొలగింపు బాధితులకు అండగా ఉంటామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం బాధితుల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పీవీఎల్ మాట్లాడు తూ గ్రామంలో స్థలం కొనుగోలుకు అవకాశం లేకపోవడంతో తాళ్లకోడు జగనన్న లేఔట్‌లో బాధితులకు పట్టాలు ఇస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పట్టాల పంపిణీకి అధిక శాతం బాధితు లు సుముఖత వ్యక్తం చేయలేదని, తమకు గ్రామంలోనే స్థల పట్టాలు ఇచ్చేవిధంగా సహకరించాలని కోరారని తెలిపారు. బాధితుల్లో ఇద్దరు మహిళలకు పట్టాలు అందజేశారు. జెడ్పీటీసీ వేగేశ్న వెంకటరాజు, ఎంపీపీ కటారి జయలక్ష్మి త్రిసభ్య కమిటీ చైర్మన్ కేసిరెడ్డి మురళి, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, పాతపాటి శ్రీనివాస రాజు, కటారి రామకృష్ణ, కేశవరావు, తహసీల్దార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమానికి కేరాఫ్‌గా ఆంధ్ర


ఉండి : కోలమూరులో పథకాల బోర్డును ప్రారంభించిన పీవీఎల్


ఆకివీడు : సిద్ధాపురంలోని అభివృద్ధిని వివరిస్తున్న జెడ్పీటీసీ


భీమవరం అర్బన్ : యనమదుర్రులో నినదిస్తున్న నాయకులు


పాలకోడేరు : మొగల్లులో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పీవీఎల్, నాయకులు

ఉండి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న పథకాలతో మన రాష్ట్రం సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచిందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. సోమవారం ఉండి మండలం కోలమూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో అమలుచేసిన రూ.16 కోట్ల సంక్షేమ పథకాలు వివరాలు తెలిపే బోర్డును పీవీఎల్ ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ నడింపల్లి సత్యవతి, ఉప సర్పంచ్ నడింపల్లి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతోన్న సంక్షేమ పాలనపై ఇతర రాష్ట్రాల వారూ అధ్యయనం చేస్తున్నారని చెప్పారు. వచ్చే జనవరి నుంచి పింఛన్ రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెరుగుతుందని అన్నారు. కోలమూరులో రూ.75 లక్షలతో 85 మందికి ఇంటి స్థలాలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నడింపల్లి సత్యవతి, ఉపసర్పంచ్ నడింపల్లి రామకృష్ణంరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గంద్రాజు రాజేష్‌వర్మ, ఎంపీటీసీ పేరిచెర్ల అరుణభార్గవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పేరిచెర్ల కేశవరాజు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, యండగండి సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, గుండు నాగేశ్వరరావు, జి.సుందర్‌కుమార్, అంగర రాంబాబు, బొచ్చా అచ్చారావు, నిమ్మల కేశవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి జగన్ రావాలి

కాళ్ల: ప్రజలంతా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం ప్రాతాళ్లమెరక గ్రామంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నాలుగేళ్లలో గ్రామానికి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును పీవీఎల్ ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గ్రామంలో రూ.14.50 కోట్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ఇదొక చరిత్ర అని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ అభివృద్ధికి పట్టం కట్టాలని, ప్రతిపక్షాల అబద్ధపు హామీలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, గ్రామ అధ్యక్షుడు వేగేశ్న బాల గణపతి వర్మ, సాగిరాజు హరి వర్మ, కంతేటి శ్రీనివాసరాజు, కంతేటి సుబ్బరాజు, మంతెన చంటి రాజు, పెనుమెత్స రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల బాగుకోసం ఆలోచించిన వైఎస్ కుటుంబం

పాలకోడేరు: పేదల బాగుకోసం ఆలోచించింది వైఎస్సార్ కుటుంబమేనని, అందుకే జగన్ కావాలి అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. సోమవారం మొగల్లులో ఏర్పాటుచేసిన జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండా పతాకాన్ని ఎగురవేశారు. సీఎం జగనన్నలా ఇంతవరకూ ఎవ్వరూ పాలించలేదని వివరించారు. ఆరోగ్యశ్రీ పథకంతో వైద్య చికిత్సలు, శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయటంతోపాటు డిశ్చార్జి అయ్యేటప్పుడు దారి బత్తెం కూడా ఇస్తున్నాని, తర్వాత రూ.225 చొప్పున నెలకు సరిపడా భృతి ఇస్తున్నరని వివరించారు. ప్రజా సంక్షేమానికి కృషి చేసిన జగనన్న మరోసారి సీఎం అయ్యేందుకు అంతా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్రరాజు, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, కటిక శ్రీదేవి, పంపన శ్రీను, గోడి భూషణం, చిల్లా రత్నరాజు, భూపతి రాజు వంశీకృష్ణంరాజు, దెందుకూరి వెంకటరాజు, బొక్కా రాంబాబు, పాలా రాధాకృష్ణ, రామాంజనేయరాజు, పెన్మత్స నరసింహరాజు, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటరాజు, వీఆర్వో పంపన సురేష్, సచివాలయ సిబ్బంది వలంటీర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధి జగన్ లక్ష్యం

ఆకివీడు: ప్రజా సంక్షేమం, అభివృద్ధిని నిరంతరం కోరుకునే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను) అన్నారు. ఆకివీడు మండలం సిద్ధాపురం గ్రామంలో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ ఆవరణలో అభివృద్ధి, సంక్షేమ పథకాల వ్యయాన్ని వివరించే డిజిటల్ బోర్డును జెడ్పీటీసీ ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి కృషి చేసిన జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో సౌకర్యాల కల్పనతోపాటు ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్టు ఎంపీపీ కఠారి జయలక్ష్మి తెలిపారు. చంద్రబాబు హయాంలో ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని త్రిసభ్య మిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి ఆరోపించారు. గ్రామ ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు మాట్లాడుతూ గ్రామంలో రూ.25 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్ని నిర్వహించామన్నారు. రూ.40 లక్షలతో ఆకివీడు-చినమిల్లిపాడు రహదారి నిర్మాణం త్వరలో చేపడతామని చెప్పారు. సర్పంచ్ ఎస్.చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జంపన సత్యనారాయణరాజు, పార్టీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, వైస్ఎంపీపీ కిల్లి రామకృష్ణ, జేసీఏ మండల కన్వీనర్ పుప్పాల పండు, ఐటీ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ యర్లపాటి కిషర్, జి.ధనరాజు, నున్న గణపతి, పండు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

భీమవరం అర్బన్: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగేందుకు మళ్లీ జగనే కావాలని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పేరిచర్ల మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకొని నవరత్నాలు రూపొందించి నాలుగున్నరేళ్లలో 99.5 శాతం హామీలను అమలు చేశారని వివరించారు. ప్రతి కుటుంబానికి రూ.50 వేలు నుంచి రూ.10 లక్షలు వరకు లబ్ధి చేకూరిందన్నారు. అర్హతే ప్రామాణికంగా అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. సీఎం జగన్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, ఆలయ కమిటీ చైర్మన్ పనసకర్ల మురళీకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, కొట్టి కుటుంబరావు, చందు నాని, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, నామన మహేష్, తిరుమాని ధనంజయరాజు, పెనుమాల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనే మళ్లీ రావాలి


భీమవరం (ప్రకాశంచౌక్): 14వ వార్డులో జెండా ఆవిష్కరణ

భీమవరం (ప్రకాశంచౌక్): సంక్షేమంలో ప్రజలకు నూటికి నూరు శాతం న్యాయం చేసిన ముఖ్యమంత్రి జగనన్నే మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సోమవారం భీమవరం 14వ వార్డు సచివాలయం వద్ద నిర్వహించారు. తొలుత వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పథకాలపై ప్రచారం చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి సభలో మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేసిన ఏకైక సీఎంగా జగన్ ఘనత సాధించారన్నారు. అందుకే ప్రజలు జగన్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్‌రాజు, రజక కార్పొరేషన్ డైరక్టర్ రేవూరి గోగురాజు, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, పార్టీ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, మద్దుల కరుణకుమార్, పెన్నాడ శ్రీను, నందమూరి ఆంజనేయులు, గంటా సుందర్‌కుమార్ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న టీడీపీ, జనసేన


భీమవరంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


యనమదుర్రులో మాట్లాడుతున్న ఎంపీపీ పేరిచర్ల

భీమవరం: టీడీపీ, జనసేన పార్టీలకు నాయకత్వం వహిస్తున్న తోట సీతారామలక్ష్మి, కొటికలపూడి గోవిందరావు (చిన బాబు) ప్రజాప్రతినిధులగా భీమవరం నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి చేశారో చెప్పే దమ్ముందా అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు సవాల్ చేశారు. సోమవారం స్థానిక విలేకర్లతో రాష్ట్ర గౌడకార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడారు. టీడీపీ, జనసేన నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని గుంతలరోడ్డుకు దారేది అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. భీమవరంలో గ్రంధి శ్రీనివాస్ గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి వచ్చాక ఎమ్మెల్యే శ్రీనివాస్ చేసిన అభివృద్ధి మినహా టీడీపీ హయాంలో చేసింది శూన్యమని విమర్శించారు. తమ నివాసాల వద్ద రోడ్లు వేయించుకోలేకపోయిన సీతారామలక్ష్మి, చినబాబులు నేడు గుంతలరోడ్లుకు దారేది అంటూ రోడ్డెక్కడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత నాలుగున్నరేళ్లలో భీమవరం పట్టణంలో విశాలమైన రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థతో ప్రజలకు ఇబ్బందులులేకుండా చేసిన ఘనత శ్రీనివాస్‌దేనన్నారు. గతంలో కాళీపట్నం, లోసరి రోడ్లు అభివృద్ధి చేయడం వల్లే క్రింది ప్రాంత ప్రజలకు అవస్థలు తప్పాయని తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శ్రీనివాస్ ఎమ్మెల్యేగా యనమదుర్రు డ్రెయిన్‌పై బ్రిడ్జిల నిర్మించగా వాటికి అప్రోచ్‌రోడ్లు నిర్మాణాన్ని పట్టించుకున్న నాథుడేలేడని, తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే అప్రోచ్‌రోడ్లు నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఎమ్మెల్యే కుటుంబసభ్యులు కోట్లాది రూపాయల విలువచేసే 4 ఎకరాల భూమిని ఇవ్వగా ప్రభుత్వం ముందుగా రూ.10.15 కోట్లు, మరలా రూ.28 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. పట్టణంలో రైల్వే అండర్‌పాస్‌ల నిర్మాణం, తాడేరు బ్రిడ్జి, జగనన్న ఇళ్ల నిర్మాణంతో ప్రజలు వైఎస్సార్‌సీపీ పక్షాన నిలుస్తున్నారని వివరించారు. భీమవరం జిల్లా కేంద్రం కావడానికి మంత్రిపదవిని సైతం వదులుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా టీడీపీ, జనసేన అసంబద్ధ ఆరోపణలు పక్కన పెట్టి అభివృద్ధిపై చర్చించడానికి ముందుకు రావాలని సవాల్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు గంటా సుందరకుమార్, ఏఎస్ రాజు, నల్లం రాంబాబు, గోవూరి గోగురాజు, పెన్నాడ శ్రీను, పాలపర్తి జోనా, మాదిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనలను అసహ్యించుకుంటున్న ప్రజలు

భీమవరం అర్బన్: టీడీపీ, జనసేన పార్టీలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు విమర్శించారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో సోమవారం సాయంత్రం వారు విలేకర్లతో మాట్లాడారు. జనసేన, టీడీపీ నాయకుల తీరును ఆక్షేపించారు. చంద్రబాబు హయాంలో రోడ్లు నిర్మాణం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రోడ్ల నిర్మాణంపై తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తన ఇంటి ముందు రోడ్డు ఎందుకు నిర్మించుకోలేకపోయారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేశారని, ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని చెప్పారు. 2014లో చంద్రబాబు ఎన్నికల ముందు 600 హామీలు పైగా ఇచ్చి నెరవేర్చలేదని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. భీమవరం నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారవుతోందని వివరించారు. ఇప్పటికైనా జనసేన, టీడీపీ నాయకులు విన్యాసాలు మానకపోతే రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్ బూరబుత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, పుట్టా ప్రశాంత్, పనసకర్ల మురళీకృష్ణ, కోమటి రాంబాబు, బద్దా శాంతారామ్, నాని, వరప్రసాద్, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, చిల్లే వెంకటేష్, నాగిడి నారాయణస్వామి, తిరుమాని ధనంజయరాజు, నామన మహేష్, కొట్టి కుటుంబరావు, తిరుమాని శ్రీను, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివనామ స్మరణ


భీమవరం(ప్రకాశం చౌక్): భీమేశ్వరస్వామికి అభిషేకం


ఉండి : పూజలు అందుకున్న చెన్నమల్లేశ్వరస్వామి


ఆకివీడు : భీమేశ్వరస్వామికి హారతి ఇస్తున్న అర్చకులు


ఆకివీడు : పిల్లల మర్రి అగ్రహారంలో వేంకట లింగేశ్వరస్వామి

భీమవరం(ప్రకాశం చౌక్): హరహర మహాదేవ అంటూ శివనామస్మరణతో భీమవరం పంచారామక్షేత్రం ఉమాసోమేశ్వర జనార్దన స్వామి దేవస్థానం మార్మోగింది. కార్తీక మాసం తొలి సోమవారం పంచారామక్షేత్రానికి జిల్లా నలమూల నుంచి సుమారు 30 వేల మంది భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు కార్తీక సోములు నోచుకున్నారు. భక్తుల దర్శనం, పూజా టిక్కెట్లు, లడ్డూ ప్రసాద విక్రయాల ద్వారా రూ.6,45,436 ఆదాయం లభించిందని దేవస్థాన ఈఓ డి.రామకృష్ణంరాజు తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎం.శ్రీనివాసరావు, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

యనమదుర్రులో..

భీమవరం అర్బన్: యనమదుర్రు గ్రామంలో పార్వతి సమేత శక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులుతీరారు. ఆలయ కమిటీ చైర్మన్ పనస కర్ల మురళీ కృష్ణ, ఆలయ ఈఓ కర్రి శ్రీనివాసరావు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. దిరుసుమర్రు, గొల్లవానితిప్ప, చినఅమిరం, రాయలం గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఉండి మండలంలో..

ఉండి: ఉండి, ఎన్నార్పీ అగ్రహారం, ఉప్పులూరు, మహదేవపట్నం, కోలమూరు, యండగండి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వారు స్వామి వారిని దర్శించుకున్నారు.

ఆకివీడులో..

ఆకివీడు : స్థానిక రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వనువులమ్మ, భీమేశ్వరస్వామి, మాదివాడ మల్లేశ్వరస్వామి, పిల్లలమర్రి అగ్రహారం వేంకట లింగేశ్వరస్వామి, అయిభీమవరం అమృతలింగేశ్వరస్వామి, కళింగ గూడెం శివాలయం, కోళ్లపర్రు కాశీవిశ్వేశ్వరస్వామి, కుప్పనపూడి కుప్పేశ్వరస్వామి, పెదకాపవరం శివాలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

వ్యక్తిపై దాడి కేసు

భీమవరం అర్బన్: వ్యక్తిపై దాడి చేసిన ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. రామాయణపురం గ్రామానికి చెందిన వాటాల రామకృష్ణకు అదే గ్రామంలో ఉంటున్న వాటాల సత్యనారాయణ, వాటాల దుర్గ, వాటాల జగదీష్‌లకు పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాటాల రామకృష్ణపై దాడి చేయడంతో ఆయన ఫిర్యాదు మేరకు ఎస్సై బి.మోహన్ రావు కేసు దర్యాప్తు చేపట్టారు.

మహదేవపట్నంలో వేళంగిణీ మాత వార్షికోత్సవం

ఉండి: ఉండి మండలం మహదేవపట్నంలో వేళంగిణీమాత వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చేబ్రోలు ఆర్‌సీఎం డైరెక్టర్ కారుమంచి జాన్ హాజరై దేవోపదేశం చేశారు. స్థానిక విచారణ గురువు పాస్టర్ ధనకుమార్ ఆధ్వర్యంలో పూజ, సేవా కార్యక్రమాలతో పాటుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్స్ ప్రకాష్, ఫ్రాన్సిస్, రాజ్‌కుమార్, మహదేవపట్నం, చేబ్రోలుకు చెందిన విశ్వాసులు పాల్గొన్నారు.